క్లుప్తంగా

నేడు దత్త మహా యాగం

బొమ్మలరామారం : మండలంలోని పెద్ద పర్వతాపూ ర్ గ్రామంలోని శ్రీ సాయిధామంలో శనివారం నిర్వహించనున్న దత్త మహాయాగానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆశ్రమ పీఠాధిపతి శ్రీ రామానంద ప్రభూజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక కల్యాణం కోసం నిర్వహించే దత్త మహాయాగంలో 101 హోమ గుండాల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక



కమిటీ సభ్యులతో ఫొటోగ్రాఫర్లు

రామన్నపేట : మండల కేంద్రంలో శుక్రవారం ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా రుద్ర గణేష్, గౌరవ సలహాదారుడిగా నాగటి యాదయ్య, అధ్యక్షుడిగా మేడబోయిన ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా నామని అశోక్ బాబు, కోశాధికారిగా కమల్‌శెట్టి శ్రీకాంత్, కుటుంబ భరోసా ఇన్‌చార్జ్‌గా పగడాల గణేష్ ఎన్నికయ్యారు. సమావేశంలో మాజీ అధ్యక్షుడు మొగిలి రమేష్, కాట్రేగు సంజీవ, జినుక స్వామి, బాషమల్ల సంతోష్, గోపగోని వెంకటరమణ, నాగటి ఉపేందర్, నకిరేకంటి మహేష్, చింతల వెంకన్న, నాగటి రవి, శ్రీను, మహేందర్, శ్రీనాథ్, కరుణాకర్ పాల్గొన్నారు.

సభలను జయప్రదం చేయాలి

మోత్కూరు : చౌటుప్పల్‌లో ఈ నెల 15, 16, 17తేదీల్లో జరగనున్న సీపీఎం జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శుక్రవారం మండలంలోని పాలడుగు, పాటిమట్ల గ్రామాల్లో మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపెల్లి గంగయ్య, వెండి యాదగిరి, వడ్డేపల్లి లక్ష్మణ్, చింతకింది సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న అభ్యర్థులు

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో కేర్ టేకర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న వారిలో జెట్టి మహేశ్వరి, బర్ల స్వాతి, బకరం ధనమ్మను ఫైనల్ లిస్ట్‌లో చేర్చారు. అనంతరం వారిని ఇంటర్వ్యూకు పిలిచి మరొకరిని ఎంపిక చేశారు. దీంతో ఫైనల్ లిస్ట్‌కు ఎంపికైన ముగ్గురు అభ్యర్థులు తమకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. వారికి పలువురు నాయకులు మద్దతు తెలిపారు. రాస్తారోకో చేస్తున్న వారిని పోలీస్‌లు అదుపులోకి తీసుకొని, సాయంత్రం వ్యక్తిగత పూచికత్తుపై వదిలిపెట్టారు.

దివ్యాంగుల ఆశ్రమం సందర్శన



ఆశ్రమ నిర్వాహకులతో మాట్లాడుతున్న జడ్జి ఉషశ్రీ

వలిగొండ : మండలంలోని టేకులసోమారంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని శుక్రవారం రామన్నపేట సివిల్ కోర్టు న్యాయమూర్తి ఉషశ్రీ సందర్శించారు. రికార్డులు పరిశీలించి ఆశ్రమంలో ఉన్న దివ్యాంగుల వివరాలపై ఆరా తీశారు. నాణ్యమైన భోజనం అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆమె వెంట స్పైనల్ అడ్వకేట్ దంతూరు సత్తయ్య ఉన్నారు.

చెక్కుల పంపిణీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అన్నెపువాడకు చెందిన అన్నెపు పద్మకు, ఆరెగూడెం గ్రామానికి చెందిన కొప్పుల సుధీర్‌రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ అవిశెట్టి అవిలుమల్లు, మలిపెద్ది మల్లారెడ్డి, సురేష్, వెంకన్న, మహిళా కాంగ్రెస్ నాయకులు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, నాయకులు బుంగపట్ల యాకయ్య, బయ్యని రాజు, శ్రీను, సమ్మయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వినతి

ఆలేరురూరల్ : అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిలా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చౌడబోయిన కనకయ్య, రవి, ప్రవీణ్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఇన్‌స్పైర్

- ముగిసిన బాల విద్యా, వైజ్ఞానిక, ఇన్‌స్పైర్ మనాక్ అవార్డు ప్రదర్శన
- రాష్ట్ర స్థాయికి 12 ఎగ్జిబిట్‌ల ఎంపిక



ఎగ్జిబిట్స్ గురించి వివరిస్తున్న విద్యార్థులు

భువనగిరి: భువనగిరి మండలం రాయగిరి గ్రామ పరిధిలోని విద్యాజ్యోతి హైస్కూల్‌లో జిల్లా స్థాయి బాల విద్యా, వైజ్ఞానిక, ఇన్‌స్పైర్ మనాక్ అవార్డు ప్రదర్శన శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి. ఇన్‌స్పైర్ మనాక్‌లో 131ఎగ్జి బిట్లు ప్రదర్శనల్లో పాల్గొనాల్సి ఉండగా 118 మాత్రమే ప్రదర్శించారు. వీటిలో 12 ఎగ్జిబిట్‌లు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎగ్జిబిట్‌లు

మంగళపల్లి రేఖ, జెడ్పీహెచ్‌ఎస్, దూదివెంకటాపూర్(ఫార్మర్ ఫ్రెండ్లీపోర్టబుల్ డ్రమ్ సీడర్), మిట్టపల్లి స్ఫూర్తి, జెడ్పీహెచ్‌ఎస్ కూనూర్(బరువులేని స్కూల్ బ్యాగ్), సింగం వివేక్ వర్ధన్, బాగా యత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భువనగిరి (ఉపయోగించిన వాహనం యొక్క దొంగతానికి సూచన), ఎల్. మహిపాల్, జెడ్పీహెచ్‌ఎస్, మరియాల(వికలాంగులకు పయోగపడే బస్సు), ఎరవెల్లి శివతేజ, జెడ్పీహెచ్‌ఎస్ రామలింగంపల్లి(సరిసృపాల కాటును నివారించడానికి సౌండ్ బజర్‌తో కూడిన కొడవలి), కందుకూరి నందిని, జోసెఫ్ వెబర్ హైస్కూల్, (సౌరశక్తితో నడిచే బహుళ ప్రయోజన వ్యవసాయ యంత్రం), ఇంద్రపాల వైష్ణవి, జెడ్పీహెచ్‌ఎస్ నెమిల, రాజాపేట మండలం(ఎరువుల లక్ష్యం లేకుండా కీటకాలను చంపే విద్యుత్ యంత్రం), బొల్ల సంజయ్ కుమార్‌రెడ్డి, జెడ్పీహెచ్‌ఎస్ రాజాపేట (కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం నుంచి రక్షించే ఎలక్ట్రానిక్ పరికరం), పబ్బు భావన, తెలంగాణ మోడల్ స్కూల్, వలిగొండ (వ్యవసాయంలో రైతులకు తక్కువ ఖర్చులతో కూడిన డెకార్టినేటర్), బట్టు పల్లవి, ప్రాథమికోన్నత పాఠశాల తుర్కపల్లి, వలిగొండ మండలం (ఐఆర్ సెన్సార్ ఉపయోగించి ప్రమాద నివారణ పరికరం).

ఫార్మర్ ఫ్రెండ్లీ డ్రమ్ సీడర్‌తో విత్తనాలు విత్తుకోవచ్చు



ప్రస్తుతం రైతులు వ్యవసాయంలో విత్తనాలు వేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కూలీలను పెట్టి విత్తనాలను వేయడం వల్ల ఖర్చు ఎక్కువగా రావడంతో పాటు దిగుబడి తక్కువగా వస్తోంది. దీంతో ఫార్మర్ ఫ్రెండ్లీ పోర్టబుల్ డ్రమ్‌సీడర్ ద్వారా రైతు విత్తనాలను విత్తుకోవచ్చు. వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లకుండానే రిమోట్ పరికరం ద్వారా డ్రమ్ సీడర్ యంత్రంతో ఒక క్రమ పద్ధతిలో విత్తనాలు వేయడం ద్వారా పెట్టుబడి తక్కువగా అవుతుంది. దిగుబడి కూడా ఎక్కువగా వస్తుంది. – మంగళపల్లి రేఖ, 10వ తరగతి, జెడ్పీహెచ్‌ఎస్, దూదివెంకటాపూర్, రాజాపేట మండలం

ప్లాస్టిక్ రిసైక్లింగ్‌తో కాలుష్య నివారణ





ప్రస్తుతం ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయింది. ప్రతి వస్తువుకు ప్లాస్టిక్ వాడుతున్నారు. దీని వల్ల వాతావరణ కాలుష్యం పెరిగిపోతుంది. దీనిని నివారించేందుకు వాడుతున్న ప్లాస్టిక్ రిసైక్లింగ్ చేయడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చు. దీంతో కొత్తగా ప్లాస్టిక్ ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉండదు. – గోపి, 8వ తరగతి, జెడ్పీహెచ్‌ఎస్, చీకటి మామిడి, బొమ్మలరామారం మండలం

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న జడ్జీలు ఉషశ్రీ, శిరీష

రామన్నపేట : మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం రామన్నపేట సీనియర్ సివిల్‌జడ్జీ కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ఉషశ్రీ, జూనియర్ సివిల్‌జడ్జీ ఎస్.శిరీషలు తెలిపారు. శుక్రవారం కోర్టు ఆవరణలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. బ్యాంకు, బీఎస్‌ఎన్‌ఎల్, క్రిమినల్, సివిల్ డ్రంక్ అండ్ డ్రైవ్, ప్రీ లిటిగేషన్ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి పోలీసులు, న్యాయవాదులు చొరవ చూపాలన్నారు. సమావేశంలో సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య, లీగల్ ఎయిడ్ ప్యానల్ లాయర్ ఎం.వెంకట్‌రెడ్డి, కోర్టు సూపరిండెంట్లు ఎన్.గంగాభవానీ, బి.శివరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామ పంచాయితీ యూనియన్ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 20లోపు పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ల నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కరించాలని డిసెంబర్ 17న తలపెట్టిన చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, యూనియన్ జిల్లా నాయకులు యాదగిరి, బాలయ్య, రమేష్, శ్రీధర్ పలువురు నాయకలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



యాదగిరిగుట్ట రూరల్ : సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్ : గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సైదాపురం గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజలకు మంచి పాలనను అందించడమే తమ లక్ష్యమన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో ముందుకెళ్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో, తండాలో సీసీ, బీటీరోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌గౌడ్, దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్, బీర్ల శంకర్, గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల హేమేందర్ పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

మోటకొండూర్ : గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెద్దచెరువు గోదావరి జలాలలో నిండి అలుగు పోస్తుండగా ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం పలు సమస్యలపై సీపీఎం నాయకులు, ప్రజలు ఆయనకు వినతులు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, సంజీవరెడ్డి, వైస్‌చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, ఇల్లందుల మల్లేష్‌గౌడ్, తండ రంగయ్య, బోయిని ఝాన్సీ, నెమ్మాని సుబ్రహ్మణ్యం, కొంతం మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, భూమండ్ల అశోక్, రామకృష్ణ, ఎలేందర్, మధు తదితరులు ఉన్నారు.

కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికి గుర్తింపు

ఆలేరురూరల్ : కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే, విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వైఎస్ఎస్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని వచ్చే స్థానిక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయాలన్నారు. అంతకు ముందు పాల కేంద్ర నుంచి దుర్గామాత ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ కిరణ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు రాజు, మహేష్, ఉదయ్, సద్విక్, శ్రీను, అనిల్, వినయ్, పవన్, భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



భువనగిరి : మాట్లాడుతున్న బీజేపీ సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్

భువనగిరి : బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా నాయకులు అడుగులు వేయాలన్నారు. ఇందుకోసం క్షేత్ర స్థాయిలో నాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జై శ్రీ, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు సైదిరెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, కర్నాటి ధనుంజయ్య, పోతంశెట్టి రవీందర్, పడమటి జగన్మోహన్‌రెడ్డి, చందా మహేందర్, శివకుమార్, అశోక్, సీఎన్‌రెడ్డి, రాచకొండ కృష్ణ, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బూత్ అధ్యక్షులు, శక్తికేంద్రాల అధ్యక్షులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిందని అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. లగచర్లలో రైతులు, ఎస్సీ, ఎస్టీలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రైతుకు బేడీలు వేసిన అధికారులపై చర్య తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు గుండ్ల రాజుయాదవ్, డబ్బీకార్ సాహేశ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, ఓబీసీమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బస్వయ్య, బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బైరు వెంకటేశ్, కార్యదర్శి గంగదేవి విజయ్, బూత్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగిన సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

భువనగిరిటౌన్ : కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు పీఆర్‌టీయూ తెలంగాణ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ రేపాక గిరిధర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మల్లేష్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు, తెలంగాణ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కడెం సోమయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కర్ణాకర్, శిరీష, బొల్లెపల్లి స్వామి, మోహనా చారి పొన్నాల రేణుక సంధ్యారాణి, చందర్, భవాని, రవీందర్ రెడ్డి, జహంగీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు బేడీలు వేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

రామన్నపేట : లగచర్ల ఘటనలో అరెస్టు అయిన రైతు హీర్యానాయక్ చేతులకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతుల పట్ల పోలీసులు అనుసరిస్తున్న వైఖరి సరికాదన్నారు. ఆయన వెంట రైతు సంఘం మండల నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్, కందుల హన్మంత్, అంబటి సురేందర్‌రెడ్డి ఉన్నారు.

మెనూ పాటించాలి

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో కచ్చితంగా మెనూ పాటించాలని తహసీల్దార్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని బీసీబాలుర హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ మెనూ చార్టు, కిచెన్ రూమ్‌లోని వంట సామగ్రి, పిల్లలకు వండిపెట్టిన భోజనాన్ని పరిశీలించారు. అనంతరం భోజనం నాణ్యత వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆయన వెంట ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి, వార్డెన్ కరుణశ్రీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కల్వర్టు నిర్మాణానికి స్థల పరిశీలన



కల్వర్టు నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఈ వెంకటరమణ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని చిన్నగూడెం వెళ్లే దారిలో బిక్కేరు వాగుపై కల్వర్టు నిర్మాణానికి శుక్రవారం ఏఈ వెంకటరమణ స్థల పరిశీలన చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మల్లేశం గౌడ్, అనిల్‌కుమార్, అనంతరెడ్డి, లోడి నర్సయ్య, యాదయ్య, కోరె కేతమ్మ ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి



భువనగిరిటౌన్ : సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



ఆత్మకూరు(ఎం) : సర్వే నిర్వహిస్తున్న అధికారులు

భువనగిరిటౌన్ : ఇందిరమ్మ ఇళ్ల స ర్వేకు ప్రజలు సహకరించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం బస్వాపురం ప్రధాన కాలువ పనులు పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పి. రామాంజుల రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లను అధికారులు ఇందిరమ్మ కమిటీలతో కలిసి సందర్శించి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. జలాల్‌పురం గ్రామంలో నిర్వహించిన సర్వేలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సౌజన్య, నక్క శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. శుక్రవారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి జంగారెడ్డి, బోగ కల్పన, బట్కీరు భిక్షపతి,ఇప్పలపల్లి స్వామి, మచ్చ రాంచందర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టారు. ఈ సర్వేలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుంచి పూర్తి వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ సర్వేలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లపై పోలీసుల దాడి దారుణం



ఆశా వర్కర్ రహీంబీని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

మోత్కూరు : ఆశా వర్కర్లపై పోలీసులతో దాడి చేయించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఈ నెల 9న రాష్ట్ర వైద్య, ఆరోగ్య కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన ఆశ వర్కర్లపై జరిగిన పోలీసుల దాడిలో గాయపడి నల్లగొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోత్కూరుకు చెందిన ఎస్.కె.రహీంబీను శుక్రవారం ఆయన పరామర్శించారు. అనంతరం రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆసుపత్రి ఖర్చులు తానే చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులను అడ్డు పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం దాడులకు పాల్పడటం పైశాచిక చర్య అన్నారు. ఆశా కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఆయన వెంట నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

తాగునీరు, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి : తాగునీరు, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా నిర్వహణకు రూ. 19లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ.9 లక్షలు, కార్యాలయ సాధారణ ఖర్చులకు రూ. 3.50 లక్షలు నిధులు కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మాణం చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల, పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, భోగ భానుమతి, మోటె రజిత, కుడికాల అఖిల, దేవరాయ కుమార్, కో ఆప్షన్‌సభ్యులు జల్ది నర్సింహ, సుల్తాన్ సుల్తానా, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, ఏఈ శ్రీరాములు, ఆదిత్య పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూషన్స్ చైర్మన్ రెవరెండ్ కెవీకే రావు, సెక్రటరీ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం మండలంలోని దేశ్‌ముఖిలోని సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో బ్లాక్ చైన్ టెక్నాలజీపై రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ చైన్ టెక్నాలజీ, ప్రొడక్ట్ డిజైనింగ్, కెరీర్ గైడెన్స్‌పై కోలిబ్రి వాలిడేటర్ ఇండియా ఫౌండర్ రాజశేఖర్, జీఆర్ డిజైనింగ్ ప్రొడక్ట్ డిజైనర్ ఫౌండర్ కిరన్‌కుమార్ బోయిని, ఆనంద్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ అండ్ మెషిన్ లెర్నింగ్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ డి. జనార్ధన్‌నాయుడు, ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సంతోస్, ప్రిన్సిపల్ డాక్టర్ కె. కమల్ హాస్, డీన్ డాక్టర్ శశి రాజశేఖర్ పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీల ముందస్తు అరెస్టు

భువనగిరిటౌన్ : వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన ధర్నాకు బయలుదేరిన మెప్మా ఆర్పీలను పోలీసులు ముందస్తు పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. సందర్భంగా ఆర్పీల సంఘం నాయకులు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ధర్నాకు వెళ్తున్నామన్నారు. పోలీసులు తమను అరెస్టు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిశీలించి వెంటనే వేతనాలు పెంచాలని కోరారు.

డ్రగ్స్ నియంత్రణ అందరి బాధ్యత



అవగాహన సదస్సులో పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు

చౌటుప్పల్ రూరల్: డ్రగ్స్ నియంత్రణ ప్రతిఒక్కరి బాధ్యతని చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ అన్నారు. చౌటుప్పల్ మండలం చిన్నకొండూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణపై తెలంగాణ నార్కోటిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్ సీఐ ప్రసాద్, ప్రవీణ్, చౌటుప్పల్ ఎస్సై కనుకటి యాదగిరి, ప్రధానోపాధ్యాయులు యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : బీబీనగర్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కల్లెం లక్ష్మారెడ్డి, కంకల కిష్టయ్య, చిలుకూరి సత్తిరెడ్డి, శీలం స్వామి, బత్తిని రవీందర్, బొల్లు శ్రీనివాస్, రమేష్, కొండూరు సత్తయ్య, మస్కు నరసింహ పాల్గొన్నారు.

మత్స్యసొసైటీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

వలిగొండ : మండలంలోని వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకు శుక్రవారం ఎన్నికల అధికారి శ్రీనివాస్ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈనెల 17,18,19తేదీల్లో నామినేషన్ల సమర్పణ 20న పరిశీలన, 21న ఉపసంహరణ, 26న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

గ్యాస్ డెలివరీ బాయ్స్‌కు సహకరించాలి

మోత్కూరు : గ్యాస్ డెలివరీ బాయ్స్, మెకానిక్‌లు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు వినియోగదారులు సహకరించాలని భారత్‌గ్యాస్ కార్యాలయం ఇన్‌చార్జ్ ఆంజనేయులు కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇంట్లో గ్యాస్ సిలిండర్ ప్రమాదాన్ని నివారించడానికి భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ మెకానిక్‌లు ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించి గ్యాస్ వల్ల ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. భద్రతా తనిఖీ చేయించుకోకపోతే గ్యాస్ సరఫరాలో బీపీసీఎల్ తీసుకునే చర్యలకు పౌర సరఫరాల సంస్థ ఎటువంటి బాధ్యత వహించదని తెలిపారు. ఆయన వెంట సిబ్బంది బోయిని యాకు, రాములు, కల్పన ఉన్నారు.

భిక్షపతికి పరామర్శ

యాదగిరిగుట్ట : పట్టణంలోని ఎస్సీ కాంప్లెక్స్‌లో ఇటీవల జరిగిన షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన ఇస్త్రీ దుకాణాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితుడు భిక్షపతిని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ



రైతులకు సూచనలు చేస్తున్న జిల్లా వ్యవసాయధికారి గోపాల్

అడ్డగూడూరు : పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల తెగుళ్లను సులువుగా నివారించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ రైతులకు సూచించారు. అడ్డగూడూరు మండలం కోటమర్తిలో పంట వివరాల నమోదు సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేశారు. ముఖ్యంగా యాసంగిలో వరినారు పోసే సమయంలో జాగ్రత్తలు పాటించి నారు పెంచితే అధిక దిగుబడి వస్తుందన్నారు. పంట చేతికొచ్చే వరకు యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఆయన వెంట ఏఓ పాండురంగాచారి ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఒత్తిడిని అధిగమించడంపై శుక్రవారం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మానసిక సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ 14416కు ఫోన్ చేసి నివృతి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి, వైద్యాధికారి ప్రీతిస్వరూప, హెచ్‌ఈఓ ఇస్తారి, మాధవి, ముత్యాలు పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.